

# హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ మార్గదర్శకాలు

హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ మార్గదర్శకాలు

## విషయసూచిక


సంక్షిప్తీకరణలు ........................................................................................................ 4

పదకోశం ........................................................................................................ 5

**అధ్యాయం** 1: హోమ్ **కంపోస్టింగ్ పరిచయం** ........................................................................................................ 2

నేపథ్యం 2

1.1. హోమ్ కంపోస్టింగ్ అంటే ఏంటి? 2

1.2. హోమ్ కంపోస్టింగ్ వలన ప్రయోజనాలు 3

1.3. హోమ్ కంపోస్టింగ్ పద్దతులు 3

1.3.1. కుటుంబస్థాయి కంపోస్టింగ్ పద్దతులు 3

1.3.2. సామూహిక స్థాయిలో కంపోస్టింగ్ పద్దతులు 10

1.4. కంపోస్టింగ్ ప్రక్రియలో ఏ పదార్థాలను కంపోస్ట్ (సేంద్రియ ఎరువు) చెయ్యవచ్చు 16

1.4.1. కంపోస్ట్ చేయడానికి ఏ వ్యర్థాలు ఎంచుకోవాలి? 16

1.4.2. కంపోస్టింగ్ ఎలా పనిచేస్తుంది? దీన్ని ఎలా నియంత్రించాలి? 17

1.4.3. కంపోస్టింగ్ (సేంద్రియ ఎరువు) తయారీకి పట్టు కల వ్యవధి 17

1.5. తరచుగా ఉత్పన్నమయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కారాలు 17

1.6. హోమ్ కంపోస్ట్ ఉపయోగాలు 19

అధ్యాయం - 2: హోమ్ కంపోస్టింగ్ అమలు చేయు విధానం 20

2.1. హోమ్ కంపోస్టింగ్ అమలు పరచటం కోసం దశలవారి ప్రణాళిక 20

2.1.1. హోమ్ కంపోస్టింగ్ అమలు చేయుటకు మరియు పర్యవేక్షణ కొరకు ఒక అధికారిక సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేయుట 20

2.2. అవగాహన కల్పించు విధానం 21

2.3. హోమ్ కంపోస్టింగ్ అమలు కోసం అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, హోటళ్ళు, వ్యక్తిగత గృహాలు మొదలైనవి గుర్తింపు 21

2.4. శిక్షణ మరియు సామర్థ్య పెంపుదల 23

2.4.1. స్థానిక సంస్థల అధికారులకు శిక్షణ 23

2.4.2. సామూహిక గృహ కేంద్ర యజమానులు/ నిర్వాహకులకు శిక్షణ 23

2.4.3. SLF, SHG సభ్యులకు శిక్షణ 23

2.5. స్థానిక భాగస్వామ్యాలను తయారు చేయుట 24

2.6. రాష్ట్ర మరియు పురపాలక సంఘుల స్థాయి సెల్ విధి - విధానాలు 24

2.6.1. రాష్ట్ర స్థాయి హోమ్ కంపోస్టింగ్ సెల్ 24

2.6.2. మునిసిపల్ కార్పొరేషన్ల/ మునిసిపాలిటీల స్థాయిలో హోమ్ కంపోస్టింగ్ సెల్: 24

2.7. పర్యవేక్షణ మరియు నివేదిక 25

అనుబంధాలు ........ 27

అనుబంధం 1 – కుళ్ళే వ్యర్థాల కార్బన్: నైట్రోజన్ నిష్పత్తి అంచనా 27

అనుబంధం 2 – సేంద్రీయ ఎరువు నాణ్యత ప్రమాణాలు 28

## పట్టికల జాబితా

పట్టిక 1: వివిధ సాంకేతిక పద్ధతుల సారాంశ పట్టిక ........15

పట్టిక 2: కంపోస్ట్‌కు అనువైనవి తడి వ్యర్థాల రకాలు ........16

పట్టిక 3: కంపోస్టింగ్‌లో తరచుగా ఉత్పన్నమయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కారాలు ........18

పట్టిక 4: పురపాలక సంఘం అధికారుల యొక్క విధులు మరియు బాధ్యతలు ........ 25

## చిత్రాల జాబితా

చిత్రం 1: గుంత కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు ........ 4

చిత్రం 2: కుండ కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు........ 5

చిత్రం 3: కంభా లేదా 3 కుండల కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు ........ 7

చిత్రం 4: వంటగది బుట్ట కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు ........ 8

చిత్రం 5: మోస్ పిట్ కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు........ 9

చిత్రం 6: రోటరీ డ్రమ్ కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు........10

చిత్రం 7: డ్రమ్ కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు ........ 11

చిత్రం 8: స్టీల్ మెష్ కంపోస్టర్........14

## సంక్షిప్తీకరణలు

| | |
|---|---|
| **BWGs** | బల్క్ వేస్ట్ జనరేటర్లు (100 కేజీల కంటే ఎక్కువ వ్యర్థాల ఉత్పత్తిదారులు) |
| **CDMA** | కమీషనర్ మరియు సంచాలకులు పురపాలక పరిపాలన కార్యాలయము (కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) |
| **C/N ratio** | కార్బన్- నైట్రోజన్ నిష్పత్తి |
| **CRPs** | కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ |
| **CSR** | కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ |
| **IEC** | ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ |
| **MA & UD** | పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ (మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్) |
| **MD** | మిషన్ డైరెక్టర్ |
| **MEPMA** | మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్ |
| **MoEF&CC** | మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ |
| **MoHUA** | గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ |
| **NGO** | నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ |
| **OWC** | ఆర్గానిక్ వేస్ట్ కంపోస్టర్ |
| **RWAs** | నివాసితుల సంక్షేమ సంఘాలు |
| **SBM-(U)** | స్వచ్ఛ భారత్ మిషన్ - (అర్బన్) |
| **SHGs** | స్వయం సహాయక బృందాలు (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్) |
| **SMC** | స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ |
| **SLFs** | స్లమ్ లెవల్ ఫెడరేషన్స్ |
| **ToT** | ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ |

## పదకోశం

**అనారోబిక్ ప్రాసెస్:** ఆక్సిజన్ లేకుండా సేంద్రియ పదార్థాలను నియంత్రిత విధానంలో కుళ్ళబెట్టడం .

**కట్ట:** గుంతలోకి నీళ్లు రాకుండా ఆపేందుకు గుంత చుట్టు నిర్మించే చిన్న కట్టడం.

**భారీ వ్యర్థాల ఉత్పత్తి దారులు (Bulk Waste Generators):** రోజుకు సగటున 100 కేజీలకు పైగా చెత్తను ఉత్పత్తి చేసే నివాస మరియు నివాసేతర భవనాలను భారీ వ్యర్థాల ఉత్పత్తి దారులు అని అంటారు. కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక సంస్థల ఆధ్వర్యంలో ఉన్న పరిపాలన భవనాలు, ప్రైవేట్ కంపెనీలు, ఆస్పత్రులు, నర్సింగ్ హోములు, పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యా సంస్థలు, హాస్టళ్లు, హోటళ్లు, వాణిజ్య సంస్థలు, మార్కెట్లు, దేవాలయాలు, క్రీడా ప్రాంగణాలు వంటివి నివాసేతర భావనాలలో సగటుగా 100 కేజీల వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది.

**కంపోస్ట్ మార్ట్:** కంపోస్టింగ్ తయారుచేయుటకు అవసరమైన వస్తువులు, పరికరాలు దొరికే దుకాణాన్ని 'కంపోస్ట్ మార్ట్' అంటారు.

**కంపోస్ట్ పైల్:** వంట గది/ తోటల నుంచి వచ్చే ఆకుపచ్చ, గోధమ రంగు వ్యర్థాలతో మరియు ఇతర పదార్థాలతో ఏర్పరిచి కుప్పను 'కంపోస్ట్ పైల్' అంటారు. ఇది కుళ్లిపోయి కంపోస్టు(ఎరువు)గా మారుతుంది.

**కంపోస్టింగ్:** నియంత్రిత విధానంలో సూక్ష్మజీవుల ద్వారా సేంద్రీయ పదార్థాలు కుళ్లిపోయేలా చేసే ప్రక్రియ.

**కంపోస్టుని క్యూరింగ్ చేయడం:** కంపోస్టు స్థిరపడేందుకు తగిన సమయం ఇవ్వడం (మక్కపెట్టడం). స్థిరపడని కంపోస్ట్ మొక్కలకు హానికరం.

**పొడి చెత్త:** జీవపరంగా కుళ్లిపోని వ్యర్థాలను పొడి చెత్త అంటారు. రోడ్లు ఊడ్చేటప్పుడు వచ్చే చెత్త, పునర్వినియోగపడే మరియు పాడవనీ చెత్త, మండే చెత్త, శానిటరీ నాప్కిన్లు మరియు డైపర్లు మొదలైనవి పొడి చెత్తకు ఉదాహరణలు.

**ల్యాండ్ ఫిల్స్ (భూమిలో పూడ్చివేత):** చెత్తను గరిష్ఠ స్థాయిలో పునర్వినియోగం చేసుకున్న తర్వాత మిగిలిపోయిన జడ వ్యర్థాలను సురక్షితంగా నిర్మూలించడం కోసం భూమిలో గుంతలుగా తవ్వి వాటిని శాస్త్రీయ పద్ధతిలో పూడ్చి పెడతారు. ఈ పూడ్చి పెట్టె ప్రదేశాన్ని ల్యాండ్ ఫిల్స్ అంటారు.

**లీచేట్:** ఘన వ్యర్థాలు నుంచి లేదా ఇతర మాధ్యమాల ద్వారా వచ్చే కరిగిపోయే ద్రవణం లేదా ఆ ఘన పదార్థాలలో దాగి ఉన్న ద్రవపదార్థాన్ని 'లీచేట్' అంటారు.

**ప్రాసెసింగ్:** వ్యర్థాలను పునర్వినియోగించుకోవడం, తిరిగి వాడుకోవడం, కొత్త వస్తువులుగా రూపాంతరం చెందించడం ద్వారా ఘనపదార్థాల వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని నివారించేందుకు అనుసరించే శాస్త్రీయ ప్రక్రియ.

**పునర్వినియోగం:** వేరు చేసిన కుళ్ళిపోని ఘన వ్యర్థాలను కొత్త వస్తువులుగా చేయడం లేదా అసలు వస్తువులకు అనుకరించి లేదా మరో రకం కొత్త వస్తువును ఉత్పత్తి తయారీకి ముడి సరుకుగా ఉపయోగించే ప్రక్రియ.

**తగ్గించడం:** ఉత్పత్తయ్యే వ్యర్థ మొత్తాలను నియంత్రించడం.

**రీయూజ్:** చెత్తను అనేకమార్లు తిరిగి ఉపయోగించడం లేదా వ్యర్థాలను ఇతర అవసరాలకు ఉపయోగించడం.

**వేరుచేయడం:** వ్యర్థాలను తడి మరియు పొడి వ్యర్థాలుగా వేరు చేయడం. వ్యవసాయ వ్యర్థాలు, తడి వ్యర్థాలు మొదలైనవి బయోడీగ్రేడబుల్ వ్యర్థాలు (తడి) అంటారు. రీసైకిలబుల్ వ్యర్థాలు, నాన్ రీసైకిలబుల్ మండే వ్యర్థాలు, మురుగు వ్యర్థాలు, నాన్ రీసైకిలబుల్ జడ వ్యర్థాలు, ఇంట్లోని ప్రమాదకర వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలు, కూల్చివేతల వ్యర్థాలు మొదలైనవి పొడి చెత్త అంటారు.

**ఘన వ్యర్థాలు:** తడి మరియు పొడి చెత్త రెండిటిని కలిపి ఘన వ్యర్థాలు అంటారు. ఇంట్లోని వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, వాణిజ్యపరమైన వ్యర్థాలు, సంస్థ వ్యర్థాలు, క్యాటరింగ్, మార్కెట్ వ్యర్థాలు, ఇతర గృహేతర వ్యర్థాలు, రోడ్లు ఊడ్చడం ద్వారా వచ్చే వ్యర్థాలు, మురికి కాలువుల నుంచి తొలగించే సిల్ట్, ఉద్యాన వ్యర్థాలు, వ్యవసాయ, పొడి వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాలు మినహా శుద్ధి చేసిన బయో మెడికల్ వ్యర్థాలు, ఈ-వేస్ట్, బ్యాటరీ వేస్ట్, రేడియో ధార్మిక వ్యర్థాలన్నీ ఘన వ్యర్థాలుగా పరిగణించడం జరుగుతుంది.

**చెత్త ఉత్పత్తిదారుడు:** ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేసే ఆవాస లేదా ఆవాసేతర సంస్థలు మరియు వ్యక్తి లేదా వ్యక్తుల సమూహం.

**వ్యర్థాల నుంచి ఇంధనం:** చెత్తను మండించడం లేదా బయోమిథేనేషన్ ద్వారా ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం.

**తడి చెత్త:** కుళ్ళిపోయే స్వభావం గల వ్యర్థాలను తడి చెత్త అంటారు.

# అధ్యాయం 1: హోమ్ కంపోస్టింగ్ పరిచయం

## నేపథ్యం

బహిరంగంగా చెత్తను పారేయడం, పటిష్ఠమైన పర్యవేక్షక వ్యవస్థ లేకపోవడం, సరైన ప్రాసెసింగ్ సదుపాయాలు లేకపోవడం అశాస్త్రీయ నిర్వహణ కారణంగా ఘనవ్యర్థాలు మరియు వాటి నిర్వహణ అన్నది ప్రపంచానికి పెద్ద సవాల్ గా మారింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ (SBM)ను 2014లో ప్రారంభించింది. మెరుగైన పారిశుధ్య మరియు ఘనవ్యర్థాల నిర్వహణకు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి SBM ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది. 2016లో పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ (MOEF&CC) ఘనవ్యర్థాల నిర్వహణకు నిబంధనలు రూపొందించింది. దీని ప్రకారం వ్యర్థాలను తడి, పొడి మరియు ప్రమాదకరమైన వ్యర్థాలుగా వేరు చేయాల్సి ఉంటుంది. బయోడీగ్రేడబుల్ (తడి) వ్యర్థాలను ఎక్కడికక్కడ ప్రాసెసింగ్ చేసేలా ప్రోత్సహించేందుకు పురపాలక సంఘులకు బాధ్యత వహించేలా ఈ నిబంధనలు ఏర్పరచబడ్డాయి.

తెలంగాణలోని పట్టణ ప్రాంతాల్లో మొత్తం ఉత్పత్తయ్యే వ్యర్థాల్లో కేవలం 23% మాత్రమే ప్రాసెస్ కాబడుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ విధానంలో వ్యర్థాల నిర్వహణకు రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్, రీకవర్ అనే 4R సూత్రాన్ని అమలు చేస్తోంది.

భారతదేశంలో సగటు పౌరుడు ఉత్పత్తి చేసే వ్యర్థాల్లో 50% తడి చెత్త ఉంటుంది. ఇందులో ప్రాథమికంగా వంట గదిలో నుంచి మరియు తోట/ గార్డెన్లో నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలు ఉంటాయి. ఈ వ్యర్థాలను అవి ఉత్పత్తయ్యే చోటే పునర్వినియోగించుకొని దాన్ని అత్యంత నాణ్యమైన కంపోస్టు(ఎరువు) గా మార్చేందుకు గొప్ప అవకాశం ఉంది. కాబట్టి, హోమ్ కంపోస్టింగ్ విధానాన్ని అనుసరించడం ద్వారా, వ్యర్థాలు ఉత్పత్తయ్యే చోటే తడి, పొడి చెత్తగా వేరు చేసి, ప్రాసెస్ చేయవచ్చు. తద్వారా బహిరంగ స్థలాల్లో అశాస్త్రీయ విధానంలో చెత్త పారవేయడాని తగ్గించవచ్చు. వికేంద్రీకృత విధానాల్లో చెత్తను వేరు చేయడం ద్వారా అనేక ప్రయోజనాలున్నాయి. ఇది రవాణా ఖర్చులను తగ్గిస్తుంది, తరుచూ చెత్త సేకరించే అవసరాన్ని తగ్గిస్తుంది, రీసైకిలింగ్ సామర్థ్యాన్ని పెంచుతుంది, ప్రాసెస్ చేయడానికి ఉపయోగపడే అనుకూలమైన వ్యర్థాల లభ్యత కూడా పెరుగుతుంది, అలా సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ ద్వారా ఒక వ్యర్థాని విలువైన "వనరు"గా మార్చవచ్చు. అంతే కాదు గ్రీన్ హౌస్ వాయు ఉద్గరాలు, అపరిశుభ్ర పరిస్థితుల కారణంగా వ్యాపించే వ్యాధుల వ్యాప్తిని అరికట్టగలిగినపుడు పర్యావరణానికి మేలు కలుగుతుంది.

## 1.1. హోమ్ కంపోస్టింగ్ అంటే ఏంటి?

ఇళ్లలో , సంస్థల్లో ఉత్పన్నమయ్యే సేంద్రీయ వ్యర్థాలను సహజమైన పద్ధతిలో కుళ్ళపెట్టి ద్వారా పున్యానుర్వినియోగించుకునే సులభమైన ప్రక్రియ హోమ్ కంపోస్టింగ్. దీన్ని ఎవరైనా ఆచరించవచ్చు. దీనికి ప్రత్యేకమైన నైపుణ్యం లేదా పరికరాలు అవసరం లేదు. ఈ ప్రక్రియ ద్వారా ఉత్పత్తయ్యే ఎరువును తోటలలో మొక్కలు, చెట్ల వంటి వాటికి ఎరువుగా ఉపయోగించవచ్చు.

## హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ మార్గదర్శకాలు

ఈ నిర్వహణ మార్గదర్శకాల్లోని తదుపరి భాగాలలో, కంపోస్టింగ్ విధానాలు, ప్రయోజనాలు, ఉపయోగాలు, రాష్ట్రస్థాయిలో అమలు చేయు విధానం, పర్యవేక్షణ యంత్రాంగం గురించి తెలియజేస్తాయి.

### 1.2. హోమ్ కంపోస్టింగ్ వలన ప్రయోజనాలు

చెత్తను లాభదాయకమైన ఉత్పత్తిగా మార్చే గొప్ప విధానం కంపోస్టింగ్. కంపోస్టింగ్‌తో కలిగే ప్రయోజనాలు కొన్ని దిగువ తెలియజేయడం జరిగింది:

a. వ్యక్తిగత కుటుంబాలు, సంస్థలు, సమూహాలు ఉత్పత్తి చేసే వ్యర్థాల్లో పెద్ద మొత్తాన్ని ఇంటివద్దనే ప్రాసెస్ చేయడంలో సాయపడటమే కాదు, తడి చెత్త డంపింగ్ యార్డులకు చేరకోకుండా నిరోధిస్తుంది
b. సేకరణ మరియు రవాణా ఖర్చులు తగ్గుతాయి.
c. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించ వచ్చు.
d. డంపింగ్ యార్డుల్లో నియంత్రణలేకుండా ఉత్పన్నమయ్యే లీచెట్‌ని తగ్గిస్తుంది
e. వ్యర్థాల నుంచి వెలువడే గ్రీన్ హౌస్ వాయువులతో వాతావరణంల కలిషితం కాకుండా చేస్తుంది
f. చెత్త సేకరణ కేంద్రాలు, రోడ్లు/వీధుల్లో దుర్గంధాన్ని తగ్గిస్తుంది
g. హోమ్ కంపోస్టింగ్ లేదా సామూహిక కంపోస్టింగ్ ఆచరిస్తున్న పౌరులు ఆ కంపోస్టును సొంతానికి ఉపయోగించవచ్చు లేదా ఇతర సామూహిక అవసరాలకు దానిని ఉపయోగించవచ్చు.[1]

### 1.3. హోమ్ కంపోస్టింగ్ పద్ధతులు

వ్యర్థాలను కంపోస్టుగా మార్చేందుకు అనేక మార్గాలున్నాయి. అందులో కొన్నింటిని ఇక్కడ వివరించడమైనది. వీటిని అవలంబించే స్థాయి ఆధారంగా రెండు వర్గాలుగా విభజించడం జరిగింది. మొదటిది వ్యక్తిగతంగా కుటుంబాల్లో అవలంబించే మార్గాలు. రెండవది, సామూహిక స్థాయిలో నుంచి వచ్చే మార్గాలు అంటే అపార్టుమెంట్లు, పాఠశాలలు, నివాస సంక్షేమ సంఘాలు లేదా భారీ వ్యర్థ ఉత్పత్తిదారులు. ఈ మార్గాలను గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రచురించిన "వికేంద్రీకృత కంపోస్టింగ్, వ్యర్థం నుండి సంపద – సాంకేతిక పరిజ్ఞానాల ఎంపిక" కోసం రూపొందించిన రెడీ రికనర్" పుస్తకం నుంచి సేకరించడం జరిగింది.

### 1.3.1. కుటుంబస్థాయి కంపోస్టింగ్ పద్ధతులు

కుటుంబస్థాయికి సూచించిన పద్ధతులు ఆరుగురు సభ్యులున్న కుటుంబాల వరకు అవలంభించవచ్చు. దీని కోసం ఎక్కువ స్థలం లేదా ప్రత్యేకమైన నైపుణ్యం అవసరం లేదు.

a) **గుంత కంపోస్టింగ్**

గుంత కంపోస్టింగ్ లేదా ట్రెంచ్ కంపోస్టింగ్ అన్నది వ్యర్థాలను నేరుగా గుంత లో వేసి విచ్ఛిన్నం చేసే అనరోబిక్ (ఆక్సిజన్ లేకుండా కుళ్ళిబెట్టే) ప్రక్రియ. దీనిని ఇంటి బయట చేస్తారు. ఇది ఇంటి లోపల చేసే కంపోస్టింగ్ విధానాలలో

[1] మున్సిపల్ సేంద్రీయ వ్యర్థాల వికేంద్రీకృత కంపోస్టింగ్, ఆన్ సైట్ సలహా కోసం

కంటే ఎక్కువ సమయం పడుతుంది, కాని అధిక నైట్రోజన్ కలిగిన ఎరువును అందిస్తుంది మరియు సులభమైనది కూడా.

**అనుకూల పద్ధతి:**

5-6 సభ్యులు గల కుటుంబానికి 1 మీటర్ పొడవు, 0.6 మీటరు వెడల్పు మరియు 1 మీటర్ లోతు పరిణామం గల గుంత సరిపోతుంది. కుటుంబంలో ఉండే సభ్యుల సంఖ్య లేదా ఉపయోగించేవారిని బట్టి ఈ గుంత పరిమాణాన్ని మార్చుకోవచ్చు. MoHUA సలహా ప్రకారం రోజుకు 700 కేజీల తడి చెత్తకు ఈ సాంకేతిక విధానం అనువైనది.

**అవసరమైన మౌలిక సామగ్రి**

i. పార
ii. టార్పాలిన్/ప్లాస్టిక్ షీట్
iii. ఆవు పేడ/కుళ్లిన వ్యర్థాలు
iv. మరియు మట్టి




*చిత్రం 1: గుంత కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు*

**కంపోస్టింగ్ ప్రక్రియ**

**మొదటి దశ:** నీరు నిలవని కొద్దిగా ఎత్తు ప్రాంతాన్ని గుర్తించి, అక్కడ రెండు గుంతలు తవ్వండి. ఈ గుంతలో నీరు చేరకుండా చూసేందుకు చుట్టు ఒక కట్టలాగా నిర్మించండి.

**రెండవ దశ:** వర్షం నీళ్ళు పడకుండా ఆ గుంతని ప్లాస్టిక్ కవర్‌తో కప్పండి.

**మూడవ దశ:** 6 ఇంచుల మందంలో కుళ్లిన వ్యర్థాలు లేదా ఆవు పేడను పరవండి.

**నాలుగవ దశ:** చెత్తను చిన్న చిన్న పరిమాణాల్లో ముక్కలు చేసి, ఆవు పేడ లేదా కుళ్ళిన వ్యర్థాలపై పరచండి.

**ఐదవ దశ:** దుర్గంధం, పురుగులు మరియు కీటకాలు దరిచేరకుండా ఉండాలంటే చెత్త పరిచిన ప్రతిసారి ఒక పొర మట్టిని పోయాలి.

**ఆరవ దశ:** గుంత పైన 15 సెం. మీటర్ల ఎత్తు వరకు వచ్చేలా పై విధానాన్ని కొనసాగించండి.

ఏడవ దశ: ఈ గుంతను అలాగే 4-6 నెలల పాటు వదిలేయండి.

ఎనిమిదవ దశ: ఈ గుంతని మూసిన తర్వాత రెండో గుంతలో కూడా ఇదే విధానాన్ని కొనసాగించండి.

తొమిదవ దశ: 120-180 రోజుల వ్యవధిలో గుంతలోని వ్యర్థాలు ఎరువుగా మారుతుంది. ఈ ఎరువును మట్టిలోని పోషకాలు పెంచేందుకు నేరుగా ఉపయోగించవచ్చు.

**కాల వ్యవధి –**120 నుంచి 180 రోజులు

b) **కుండ కంపోస్టింగ్**

**అనుకూల పద్ధతి**

రోజుకి 1 నుంచి 2 కేజీల తడి చెత్త ఉత్పత్తి చేసే ఇండ్లకు (కుటుంబాలు) ఈ కుండ కంపోస్టింగ్ విధానం అనుకూలంగా ఉంటుంది. మూతలతో ఉండి, 50 సెం. మీ ఎత్తు మరియు 35 సెం.మీ వ్యాసార్థం కలిగిన 2 మట్టి కుండలు దీనికి అవసరం.

**అవసరమయ్యే మౌలిక సామగ్రి**

i. ఒక్కో కుండను ఉంచడానికి 50 సెం.మీ ఎత్తుగల స్టాండ్
ii. లీచేట్ ద్రవాగాలను సేకరించేందుకు, అరలీటర్ సామర్థ్యం కలిగిన ప్లాస్టిక్ డబ్బా
iii. చిన్న తాపీ
iv. ఒక పెయింటింగ్ బ్రష్
v. 2 ముక్కలుగా చేసిన ఒక ఇటుక
vi. రెండు ప్లాస్టిక్ కవర్లు




చిత్రం 2: కుండ కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు

**కంపోస్టింగ్ ప్రక్రియ**

మొదటి దశ: కుండ దిగువన మధ్యలో ఒక రంధ్రం చేసి దాన్ని స్టాండ్‌పై సరిగ్గా ఉంచాలి. కుండలోంచి వచ్చే ద్రావణాన్ని సేకరించేందుకు దిగువన ఒక ప్లాస్టిక్ డబ్బాని ఉంచండి.

రెండవ దశ: తడి చెత్తను కుండలో నిండా గానే కుండపై మూతపెట్టండి. రోజుకి 2 కేజీల వ్యర్థలు మించికుండా చూసుకోవాలి.

మూడవ దశ: ప్రతిసారి చెత్త వేయగానే దానిపై కంపోస్టు లేదా మట్టి పొరను వేయండి.

నాలుగవ దశ: రెండు రోజులకోసారి కుండలో వేసిన వ్యర్థాలను బాగా కలపాలి.

ఐదవ దశ: ఒక వారం రోజుల తర్వాత కుండలో పురుగులను చూడవచ్చు. ఇవి కంపోస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి సహాయపడతాయి. వాటిని చంపే ప్రయత్నం మీరు చేయవద్దు, 3 వారాల తర్వాత వాటంతటవే చనిపోతాయి.

ఆరవ దశ: కుండ నిండిన తర్వాత, రెండో కుండను ఇదే తరహాలో ఉపయోగించండి. రెండో కుండ నిండే సమయానికి మొదటి కుండలోని వ్యర్థాలు కంపోస్టుగా సిద్ధమవుతుంది.

ఏడవ దశ: కుండలో తేమ ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ కుండలో నీళ్లు ఎక్కువయితే నీటిని పీల్చుకోవడానికి చెక్క పొట్టు లేదా ఎండిన ఆకులు వేయవచ్చు.

ఎనిమిదవ దశ: వర్షాకాలంలో వాననీళ్లు కుండలోకి పడకుండా ఉండడానికి కుండలపై ప్లాస్టిక్ కవర్ ఉంచి పైన ఇటుక పెట్టండి.

తొమిదవ దశ: కంపోస్టింగ్ ప్రక్రియ వేగవంతమవడానికి పుల్లని పెరుగు, మజ్జిగ చల్లండి.

పదోవ దశ: తడి చెత్తనుండి వచ్చే ద్రావణం సమ్యస నివారణకు చిట్కాలు

a. ద్రావణం సేకరించేందుకు ఉంచిన డబ్బాలో కొంచెం ఉప్పు వేయండి. ఇలా చేయడం వలన దాని చుట్టు పురుగులు చేరకుండా అరికట్టవచ్చు.
b. ఈ ద్రావణానికి నీళ్లతో కలిపి మొక్కలకు ద్రవ కంపోస్ట్‌గా ఉపయోగించవచ్చు.
c. ఒకవేళ పురుగులు చేరుతున్నట్టు అయితే, 25 మి.లీ నూనెలో 2 కర్పూర బిళ్లలు కలిపి ఆ నూనెను బ్రష్‌తో కుండకు రాయాలి.

ఈ విధానంలో వ్యర్థాలు కంపోస్టుగా మారడానికి కాలవ్యవధి 60-75 రోజులు పడుతుంది.

### c) కంభా/మట్కా/మూడు కుండల కంపోస్టింగ్ విధానం

#### అనుకూల పద్ధతి

రోజుకి 2 కేజీల వరకు తడి చెత్త ఉత్పత్తి చేసే కుటుంబాలకి ఈ పద్ధతి సరిపోతుంది.

#### అవసరమయ్యే మౌలిక సామగ్రి

i. 30 సె.మీ వ్యాసార్థం, ఎత్తు కల్గిన 3 మట్టి కుండలు కావాలి. రెండు కుండలు అడుగు పై భాగం లేకుండా ఉండాలి. మూడవ కుండకు అడుగు భాగం ఉండాలి. ఒక మూత 1వ కుండపైకి కావాలి. 3వ కుండపై అడుగు భాగం లేని రెండవ కుండను ఉంచాలి. రెండవ కుండ పై భాగంలో ఒక జాలిని మూతలాగా పెట్టి దానిపైన న్యూస్‌పేపరు ఉంచండి. ఇప్పుడు రెండవ కుండపై మొదటి కుండను పెట్టండి. మొదటి కుండపై మూతను పెట్టండి.
ii. పాత న్యూస్‌పేపర్లు
iii. చేతి పంప్/స్ప్రేయర్
iv. కంపోస్ట్/చెక్క పొట్టు

v. పొడవాటి స్టీల్ ఫోర్క్




*చిత్రం 3: కంభా లేదా 3 కుండల కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు*

**కంపోస్టింగ్ ప్రక్రియ**

**మొదటి దశ:** మొదటి మరియు రెండవ కుండ క్రింది భాగాన్ని మెష్ వైరింగ్/ జాలి మీద న్యూస్‌పేపర్లు పరవండి. ఇలా చేయడం వల్ల నీళ్లు తప్ప ఇంకా ఏమి కూడా క్రింది కుండ కిందకు వెళ్లకుండా ఉంటుంది.

**రెండవ దశ:** ఒకదానిపై ఒకటిగా కుండలను పేర్చాలి. మూడవ కుండని అన్నిటి కంటే కింద ఉంచాలి.

**మూడవ దశ:** పైనున్న కుండలో వంటింటి వ్యర్థాలు వేయడం ప్రారంభించండి. ఒక పొర చెత్త వేసిన తర్వాత దానిపై పల్చని బయో కల్చర్ పిచికారి చేయండి. (బయో కల్చర్ మరియు నీటి నిష్పత్తి 1:50గా ఉండాలి)

**నాలుగవ దశ:** బయో కల్చర్ ని కలిపే నీళ్లలో క్లోరిన్ లేకుండా చూసుకోవాలి. నీటిలో క్లోరిన్ లేకుండా చేయాలంటే ఆ నీటిని గిన్నెలో పోసి రెండు రోజులపాటు మూతలేకుండా తెరిచి ఉంచాలి.

**ఐదవ దశ:** పైనున్న కుండ ముప్పావు వంతు నిండిన వెంటనే ఆ కుండను మధ్య కుండ ఉన్న స్థానంలోకి మార్చి, రెండో కుండలో వ్యర్థాలు వేయడం మొదలుపెట్టాలి.

**ఆరవ దశ:** దిగువనున్న న్యూస్‌పేపర్లు చిరగకుండా, ప్రతీ రెండు రోజులకోసారి వ్యర్థాలను బాగా కలపండి.

**ఏడవ దశ:** రెండవ కుండలో వ్యర్థాలు వేస్తున్న సమయంలో, మొదటి కుండలో కంపోస్టింగ్ ప్రక్రియ మొదలవుతుంది. రెండో కుండ ముప్పావు వంతు నిండే సరికి, మొదటి కుండలోని కంపోస్ట్ ఉపయోగించేందుకు సిద్ధమవుతుంది.

**ఎనిమిదవ దశ:** ఇప్పుడు మళ్లీ 2వ కుండ స్థానంలో 1వ కుండ పెట్టండి. వ్యర్థాలన్నీ 1వ కుండలోనే వేయాలి. ముప్పావు వంతు నిండే వరకు దాంట్లో వ్యర్థాలు వేయాలి. ఆ తర్వాత మళ్లీ వాటి స్థానాలు మార్చాలి.

**తొమిదవ దశ:** ఒక కుండ పూర్తిగా నిండేంత వరకు ఈ ప్రక్రియ పునరావృతం చేయండి. ఆ తర్వాత అందులోని పదార్థాలను కిందనున్న 3వ కుండలో వేయండి. 3వ కుండ ముప్పావు వంతు నిండేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగించండి.

**పదోవ దశ:** ఒకసారి పూర్తయిన తర్వాత కంపోస్టు కోసం చివరి కుండలోని పదార్థాలను జల్లెడ పట్టి మిగిలిన పదార్థాలను తిరిగి కుళ్లిపోయేందుకు పైనున్న కుండలో వేయండి.

**కాల వ్యవధి** - ఈ ప్రక్రియకు దాదాపు 90 రోజులు పడుతుంది.

d) **వంటింటి బుట్ట కంపోస్టింగ్**

**అనుకూల పద్ధతి**

5 నుంచి 6 సభ్యులున్న కుటుంబానికి ఇది సరిపోతుంది.

**అవసరమయ్యే మౌలిక సామగ్రి**

1. మూతతో కూడిన ఒక 25 లీటర్ల ప్లాసిక్ బుట్ట
2. 3 ప్లాస్టిక్ గ్రో బ్యాగులు
3. ఒక చిన్న తాపీ
4. చిన్న ఫోర్క్



*చిత్రం 4: వంటగది బుట్ట కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు*

**కంపోస్టింగ్ ప్రక్రియ**

**మొదటి దశ:** బుట్ట లోపల ప్లాస్టిక్ గ్రోబ్యాగ్ ఉంచండి.

**రెండవ దశ:** మొదటిగా వేసే పదార్థాలనును బయో ప్లాట్‌ఫామ్‌గా ఉపయోగపడేలా ఒక ఇంచు మందంతో పరవండి. సిద్ధం చేసుకున్న బయోకంపోస్ట్ లేదా బయో కల్చర్‌తో శుద్ధి చేసిన చెక్కపొట్టును స్టార్టర్ మెటిరీయల్‌గా ఉపయోగించవచ్చు. చెక్క పొట్టుకు పల్చని బయోకల్చర్ కలపండి ( బయోకల్చర్ నీటి నిష్పత్తి 1:50). దీన్ని బ్యాగులో ఉంచి ముడివేయాలి. రెండు రోజుల తర్వాత చెక్క పొట్టు మిశ్రమం బ్యాక్టీరియా కారణంగా వేడిగా మారుతుంది. ఈ వేడి మిశ్రమాన్ని స్టార్టర్‌గా ఉపయోగించాలి.

**మూడవ దశ:** ఆ స్టార్టర్ పొరపై చెత్తను పరవండి.

**నాలుగవ దశ:** వ్యర్థాలపై పల్చని బయో కల్చర్ చల్లండి. మూడో రోజు తర్వాత కొత్త పొర మరియు పాత పొరను ఫోర్క్ సాయంతో బాగా కలపండి.

ఐదవ దశ: బుట్ట నిండేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగించండి.
ఆరవ దశ: గ్రో బ్యాగ్‌ను ముడేసి, దాన్ని పక్కన పెట్టండి.
ఏడవ దశ: ఇప్పుడు రెండో గ్రో బ్యాగును బుట్టలో ఉంచి, ఇదే ప్రక్రియను కొనసాగించండి.
ఎనిమిదవ దశ: రెండో బ్యాగు కూడా నిండిన తర్వాత దాన్ని కూడా తొలగించి ముడేసి పక్కన పెట్టండి. ఇప్పుడు మొదటి బ్యాగు ముడి తీసి, దాన్ని మళ్లీ ఉపయోగించడం ప్రారంభించండి. ఒక వేళ వ్యర్థాలు రోజుకి 2 కేజీలకు మించి ఉంటే గ్రో బ్యాగుల సంఖ్య పెంచండి, నిండిన తర్వాత గ్రోబ్యాగ్ కనీసం 20 రోజులు పక్కన ఉంచాలి.
**కాల వ్యవధి** – 30 నుంచి 45 రోజులు

e) **మోస్ పిట్ కంపోస్టింగ్**

**అనుకూల పద్ధతి**
ఐదుగురు సభ్యులున్న కుటుంబానికి ఇది సరిపోతుంది.
**అవసరమైన మౌలిక సామగ్రి**

i. ఒక మీటర్ వ్యాసం మరియు ఒక మీటర్ లోతుతో కూడిన రెండ గుండ్రని గుంతలు
ii. గుంతను మూసేందుకు మూతలు మరియు గుంతల మధ్యలో పెట్టేందుకు 50 సెం.మీ పొడువు, వెడల్పు గల పీవీసీ పైపు(గొట్టం)
iii. తెరిచిన గొట్టం మూసేందుకు రెండు పీవీసీ మూతలు




*చిత్రం 5: మోస్ పిట్ కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు*

**అవసరమైన మౌలిక సామగ్రి పరిమాణాలు మరియు లక్షణాలు:**

- 5గురు సభ్యులు ఉన్న కుటుంబానికి 60 సెం. మీ వ్యాసం, 1 మీ లోతు కలిగిన గుంత.
- నివాసేతర సంస్థలకు గుంత వ్యాసం 1.5 మీ వరకు ఉండాలి.
- మిగిలిన సందర్భాల్లో గుంత లోతు 1 మీటరకు పరిమితం చేయాలి, ఎందుకంటే తక్కువ ఎత్తులో మీథేనోజెనిక్ ప్రక్రియలు తగ్గిపోతాయి.
- గుంత అడుగు భాగం గుండ్రంగా ఉండాలి
- 60 సెం.మీ వ్యాసం కలిగిన గుంతకి, 75 సెం.మీ వ్యాసం గల కవర్ స్లాబ్ కావాలి
- గృహ అవసరాల కోసం 100 mm గల డయా పీవీసీ పైప్, పెద్ద గుంతలకు అయితే 200 mm వరకు ఉంచవచ్చు.

**కంపోస్టింగ్ ప్రక్రియ.**

### హోమ్ కంపోస్టింగ్ నిర్వహణ మార్గదర్శకాలు

**మొదటి దశ:** గుంతలో వ్యర్థాలు వేసే ముందు బ్యాక్టీరియా ఉత్పన్నం అయ్యేందుకు పేడ/కుళ్లిన వ్యర్థాలను గుంతలో వేయవలసి ఉంటుంది.

**రెండవ దశ:** ప్రతీ రోజు తెరిచిన పైపులు ద్వారా వ్యర్థాలను గుంతలోకి వేయాలి. ఆ తర్వాత, పైప్ చివర్లు గట్టిగా మూసేయాలి.

**మూడవ దశ**: వారానికోసారి 35° నుంచి 45°C వేడి నీటిని పోయడం ద్వారా కుళ్లిపోయే ప్రక్రియ వేగవంతమవుతుంది.

**నాలుగవ దశ:** అప్పుడప్పుడు బ్యాక్టీరియా ఉత్పన్న కారకాలు లేదా పేడ మిశ్రమాన్ని పోయడం మంచిది.

**ఐదవ దశ:** ఈ గుంతలను ఆరు నెలలకొకటి చొప్పున ఉపయోగించాలి.

**కాల వ్యవధి** - కంపోస్ట్ స్థిరపడేందుకు 35 నుంచి 45 రోజులు పడుతుంది.

## 1.3.2. సామూహిక స్థాయిలో కంపోస్టింగ్ పద్ధతులు

సామూహికలో స్థాయిలో 10 కుటుంబాలు ఉన్న ప్రదేశాలలో ఈ పద్ధతిని అవలంబించవచ్చు.

### a) రోటడీ డ్రమ్/ఇన్ వెసల్ కంపోస్టింగ్

**అనుకూల పద్ధతి**

రోజువారీ వ్యర్థాలు 10 కేజీల వరకు వచ్చే లేదా 10 కుటుంబాల సమూహానికి ఇది అనువైనది.

**అవసరమైన మౌలిక సామగ్రి**

i. 250 లీటర్ల సామర్థ్యం కలిగిన ఒక రోటరీ డ్రమ్




*చిత్రం 6: రోటరీ డ్రమ్ కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు*

**కంపోస్టింగ్ ప్రక్రియ**

**మొదటి దశ:** చెత్తను చిన్న చిన్న ముక్కలుగా చేసి డ్రమ్‌లో వేయాలి.

**రెండవ దశ:** డ్రమ్‌కున్న హ్యాండిల్‌ను తిప్పుతూ రోజు చెత్తను కలపాలి.

**మూడవ దశ:** రోజుకి రెండు నుంచి మూడుసార్లు తిప్పవలసి ఉంటుంది.

**నాలుగవ దశ:** తిప్పిన తర్వాత, డ్రమ్ యొక్క మూతని సగం తెరిచి ఉంచాలి.

**ఐదవ దశ**: ఈ ప్రక్రియను 15 రోజుల పాటు కొనసాగించాలి.

**కాల వ్యవధి** - కంపోస్ట్ మక్కడానికి 15 నుంచి 20 రోజులు పడుతుంది.

## b) డ్రమ్ కంపోస్టింగ్

**అనుకూల పద్ధతి**

ఈ డ్రమ్ కంపోస్టింగ్ 10-15 సభ్యులున్న కుటుంబాలకు అనుకూలంగా ఉంటుంది.

**అవసరమైన మౌలికసామగ్రి**

i. 50 లీటర్ల సామర్థ్యం కలిగిన 2 డ్రమ్ములు
ii. డ్రమ్ పెట్టడం కోసం స్టాండు
iii. ఒక నల్ల
iv. 5 లీటర్ల సామర్థ్యం కలిగిన ప్లాస్టిక్ డబ్బా
v. ప్లాస్టిక్ వల (నెట్) బ్యాగులు
vi. రెండు ఇటుకలు
vii. గ్లౌజులు




*చిత్రం 7: డ్రమ్ కంపోస్టింగ్ నిర్మాణ కొలతల వివరాలు*

**కంపోస్టింగ్ ప్రక్రియ**

**మొదటి దశ:** ఒక ప్లాస్టిక్ డ్రమ్ తీసుకొని దాని అడుగు భాగంలో నల్లాను అమర్చండి.

రెండవ దశ: ప్లాస్టిక్ డబ్బా క్రింద భాగంలో పట్టేలా, డ్రమ్‌ని తగిన ఎత్తు కలిగిన ఒక పెడస్టల్‌పై ఉంచండి.
మూడవ దశ: నీటిలో తగిన మొత్తంలో కల్చర్ కలిపి, ద్రవరూప కల్చర్ సిద్ధం చేయండి (80 - 100 కేజీల వ్యర్థాల శుద్ధికి 3 లీటర్ల నీటిలో 250 ఎం. ఎల్ కల్చర్ కలపండి)
నాలుగవ దశ: కేవలం తడి చెత్తను మాత్రమే నెట్‌బ్యాగ్‌లో వేయండి. పేపర్లు లేదా ఇతర కుళ్ళిపోని పదార్థాలు ఏది కూడా అందులో వేయకూడదు.
ఐదవ దశ: చేతులకు గ్లోజులు ధరించి, పెద్ద కంటెయినర్‌లో సిద్ధం చేసుకున్న బయో కల్చర్ వేసి చెత్తను బాగా కలపండి.
ఆరవ దశ: ట్యాప్‌కు అడ్డంకి ఏర్పడకుండా డ్రమ్ములోని బ్యాగులపై కొన్ని ఇటుకలు పెట్టండి. (చిత్రాన్ని చూడండి)
ఏడవ దశ: ద్రావణం కలిపిన చెత్తను ప్లాస్టిక్ నెట్ బ్యాగుల్లో (వలలాంటి సంచులు) పెట్టి, అది నిండిన తర్వాత ప్లాస్టిక్ తాడుతో మూతని కట్టేయండి.
ఎనిమిదవ దశ: ఆ ప్లాస్టిక్ నెట్ బ్యాగులు డ్రమ్‌లో పెట్టండి. డ్రమ్ నిండేంత వరకు ఇదే ప్రక్రియను కొనసాగించండి.
తొమిదవ దశ: డ్రములో మిగిలిన సొల్యూషన్‌ను పైనుంచి డ్రమ్‌లో పోసి డ్రమ్ మూతపెట్టండి.
పదోవ దశ: డ్రమ్ పైపు నుంచి అన్ని ప్లాస్టిక్ డబ్బాలను కలుపుతూ ఒక పైపును ఏర్పాటు చేయండి.
పదకొండవ దశ: ద్రవ సేకరణ కోసం కుళాయి తెరవండి.
పన్నెండవ దశ: మూడు రోజుల వరకు సేకరించిన ద్రావణాన్ని తిరిగి డ్రమ్‌లో పోయండి. అలాగే, ఆ మూడు రోజుల కి కంపోస్టింగ్ ఏకరీతిలో అవుతుందా లేదా పరిశీలించండి. ఒక వేల ఏకరీతిన కంపోస్టింగ్ కానీ యెడల మళ్ళి కొద్దిగా బయో కల్చర్ ద్రావణాన్ని డ్రమ్ లో పోయండి.
పదమూడవ దశ: ద్రవాన్ని డ్రమ్ లో పోసిన తరువాత డబ్బాను తిరిగి కుళాయి క్రింద ఉంచండి.
పద్నాలుగవ దశ: కంపోస్టింగ్ సమయంలో, ఈ ప్రక్రియలో వాసన రావడం మొదలైతే, డ్రమ్ పైభాగం నుండి మరికొంత బయో కల్చర్ మిశ్రమాన్ని (నీటితో కలిపి) కలపండి. దుర్వాసన పెరుగుదల కంపోస్టింగ్ సరిగా జరగడం లేదని సూచిస్తుంది.
పదిహేనవ దశ: కంపోస్టింగ్ యొక్క 20 వ రోజున, డ్రమ్ నుండి అన్ని నెట్ బ్యాగ్లను తీసివేసి, ఆరబెట్టడానికి భూమి మీద నెట్ బ్యాగ్ కంటెంట్లను ఉంచండి.
పదహారవ దశ: డ్రమ్ లోపల మిగిలి ఉన్న ద్రవం కూడా ద్రవ కంపోస్ట్ కాబట్టి దానిని కూడా డబ్బాలో సేకరించండి.
పదిహేడవ దశ: కంపోస్ట్ మిశ్రమాన్ని 2 రోజులు ఆరబెట్టిన తరువాత, జల్లెడ పట్టండి. అలా సేకరించినదే ఘన కంపోస్ట్.

**కాల వ్యవధి** - వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చే వేగవంతమైన పద్దతులలో ఇది ఒకటి. ఒక కంపోస్టింగ్ చక్రం సాధారణంగా 15-25 రోజులు పడుతుంది.

### c) ఆర్గానిక్ వేస్ట్ కంపోస్టర్ (OWC)

**అనుకూల పద్ధతి:**

ఈ విధానం సంస్థలకు లేదా ఎక్కువ సంఖ్యలో ఉన్న కుటుంబాలు గల అపార్టుమెంటులకు గొప్పగా ఉపయోగపడుతుంది. యాంత్రిక ఆర్గానిక్ వేస్ట్ కంపోస్టర్ యొక్క వ్యర్థ ప్రాసెసింగ్ సామర్థ్యం రోజుకు 100 కిలోల నుండి 5000 కిలోలు ఉంటుంది.

**మౌలిక సదుపాయాలు**

i. అవసరమయ్యే స్థలం - ఆర్గానిక్ వేస్ట్ కంపోస్టర్ సామర్థ్యాన్ని బట్టి 100 చదరపు మీటర్ల నుండి 500 చదరపు మీటర్ల వరకు స్థలం అవసరం పడుతుంది.
ii. ఆర్గానిక్ వేస్ట్ కంపోస్టర్ కోసం షెడ్
iii. పాత కంపోస్ట్ / మట్టి
iv. మిశ్రమం (బయో కల్చర్)
v. కంపోస్ట్ ఆరబెట్టుట కొరకు ప్లాస్టిక్ అరలు.

**కంపోస్టింగ్ ప్రక్రియ:**

**మొదటి దశ:** కుళ్ళిపోయే (తడి) వ్యర్థాలను ఆర్గానిక్ వేస్ట్ కంపోస్టర్‌లో పెట్టడానికి ముందు చిన్న ముక్కలుగా చేయండి.
**రెండవ దశ:** వ్యర్థాలకు మిశ్రమం మరియు పాత కంపోస్ట్ కలపండి.
**మూడవ దశ:** ఆర్గానిక్ వేస్ట్ కంపోస్టర్ ప్రారంభించిన 24 గంటల తర్వాత కంపోస్ట్‌ని సేకరించవచ్చు.
**నాలుగవ దశ:** సేకరించిన కంపోస్ట్‌ను అరలలో పెట్టి, అది ఆరేవరకు కొన్ని రోజులు అలా వదిలివేయాలి. క్యూరింగ్ సమయంలో, అవసరమైన తేమను నిలుపుకోవటానికి నీటిని కొద్ది కొద్దిగా చల్లాలి.
**ఐదవ దశ:** తయారైన కంపోస్ట్ తోటకు ఉపయోగించవచ్చు.

**కాల వ్యవధి**

ఆర్గానిక్ వేస్ట్ కంపోస్టర్ వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చడానికి 24 గంటలు సమయం పడుతుంది. అయితే, ఈ కంపోస్ట్ ఉపయోగించే ముందు కొన్ని రోజులు క్యూరింగ్ చెయ్యాలి, అనగా ఆరబెట్టాలి. కంపోస్ట్‌ను ప్లాస్టిక్ డబ్బాలలో వేసి కనీసం ఒక వారం పాటు ఉంచండి (క్యూరింగ్ కాలం ఎంత ఎక్కువ అయితే కంపోస్ట్ నాణ్యత అంతా మెరుగుగా ఉంటుంది). ఈ సమయంలో, కంపోస్ట్ కొద్దిగా తేమగా ఉండేలా చూడాలి.

## d) స్టీల్ మెష్ కంపోస్టర్

**అనుకూల పద్ధతి**

రోజుకు 50 కిలోల వ్యర్థాలను ఈ విధానం ద్వారా ప్రాసెస్ చేయవచ్చు. ఈ విధంగా, సామూహిక స్థాయిలో కంపోస్ట్ చేయడానికి ఈ సాంకేతికత ఉపయోగపడుతుంది. గృహాల సంఖ్య ఎక్కువగా ఉంటే, అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, హోటళ్ళు, వ్యక్తిగత గృహాల సంఖ్యను పెంచుకోవచ్చు.

**అవసరమయ్యే మౌలిక సదుపాయాలు**

i. స్థలం – 500 చదరపు మీటర్లు
ii. కంపోస్టర్ కోసం షెడ్ / నిర్ణీత స్థలం
iii. సిమెంట్ స్లాబ్‌లు
iv. పైభాగానికి స్టీల్ మెష్ ప్లేట్ (కంపోస్ట్ పరిమాణానికి సమానంగా ఉండాలి మూతలాగా)
v. స్టీల్ మెష్ రింగ్ (కంపోస్టర్ లోపల ఉంచుటకు).

vi. రంపపు పొట్టు.



*చిత్రం 8: స్టీల్ మెష్ కంపోస్టర్*

**కంపోస్టింగ్ ప్రక్రియ:**

మొదటి దశ: సిమెంట్ స్లాబ్‌ల తో ఒక ప్లాటుఫామ్‌ను ఏర్పాటు చెయ్యండి.

రెండవ దశ: ప్రతి స్లాబ్ మధ్య కొంత ఖాళీని స్థలాన్ని వదిలివేయండి, తద్వారా లీచేట్ ఏదైనా ఉంటే, సులభంగా క్రిందికి చేరుతుంది.

మూడవ దశ: క్రింది నుండి ఎలుకల ప్రవేశించకుండా ఒక స్టీల్ మెష్ ప్లేట్ (జాలీ) ఉంచండి.

నాలుగవ దశ: 3 అడుగుల వ్యాసం మరియు 2.5 అడుగుల ఎత్తు (ఓపెన్ సిలిండర్) కలిగిన స్టీల్ మెష్ రింగ్ తయరు చేయండి.

ఐదవ దశ: ఈ స్టీల్ మెష్ రింగ్ నీ సిమెంట్ ప్లాట్‌ఫాంపై ఉంచండి.

ఆరవ దశ: పరిసరాలలో వ్యర్థాలు చిల్లకుండా ఉండటానికి రింగు గోనె సంచితో చుట్టండి.

ఏడవ దశ: ఇది ఎలుకలను వ్యర్థాల్లో(కుప్ప)కి రానివ్వకుండా నిరోధిస్తుంది.

ఎనిమిదవ దశ: వేరు చేసిన వంటగది వ్యర్థాలను సేకరించండి.

తొమిదవ దశ: అదనపు తేమను పీల్చుకోవడానికి దానిపై కొద్దిగా రంపపు పొట్టును చల్లండి.

